

# అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

మంగళవారం 10 జూన్ 2025 పేజీలు : 04


## మైనర్ బాలికపై అత్యాచారం కేసులో ఆరుగురు నిందితులు అరెస్ట్

### - జిల్లా ఎస్పీ వి.రత్న



కేసు వివరాలు వెల్లడిస్తున్న జిల్లా ఎస్పీ వి.రత్న

**పుట్టపర్తి, జూన్ 09, ప్రభాతవార్త**

సత్యసాయి జిల్లా, రామగిరి మండలం, ఏడుగుర్రాలపల్లి గ్రామంలో మైనర్ బాలిక పై జరిగిన అత్యాచారం కేసులో ఆరుగురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ వి.రత్న తెలియజేశారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ధర్మవరం డిఎస్పి హేమంత్ కుమార్ తో కలిసి కేసు వివరాలను విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ధర్మవరం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి అయిన బి.హేమంత్ కుమార్ నిందితులను అరెస్ట్ చేయడం జరిగింది అన్నారు. రామగిరి మండలం ఏడు గుర్రాల పల్లి గ్రామానికి చెందిన ఏ నాగేంద్ర కుమారుడు అచ్చంపల్లి వర్ధన్, రామగిరి మండలం పేరూరు గ్రామానికి చెందిన టి ముత్యాలప్ప కుమారుడు తలారి మురళి, రామగిరి మండలం ఏడుగురాళ్లపల్లి గ్రామానికి చెందిన బి హనుమంతు కుమారుడు బడగోర్ల నందవర్ధన్ రాజ్ అలియాస్ నందా, ఏ మారెప్ప కుమారుడు అరెంచేరు నాగరాజు అలియాస్ హర్యానా చెరువు నాగరాజు, బి హనుమంతప్ప కుమారుడు బోయ సంజీవ, బి రామన్న కుమారుడు బుడిదా రాజన్న లను ఈ కేసులో అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. 15 ఏళ్ల బాలికపై ఈ ఆరుగురు వ్యక్తులు వేరు వేరుగా వివిధ సమయాలలో శారీరక దాడులు చేసి అత్యాచారం చేసిన ఘటనలో, పోలీసులు కఠిన చర్యలు తీసుకుని నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. బాధితురాలి ఫిర్యాదు ఆధారంగా పోలీసులు సమగ్ర దర్యాప్తు చేసి, వర్ధన్, గిరి, రాజేష్, అంజి, మురళి, హేమంత్, కార్తీక్ మరియు కొంత మంది నిందితులపై కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. పోలీసుల సమర్థమైన చర్యలతో ఈ ఘటనపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవడం ప్రారంభమైంది. ఈ కేసులో నిందితులపై మరింత కఠినమైన కేసులు నమోదు చేసి, విచారణ చేపడుతున్నట్లు ఎస్పీ తెలిపారు. ఇందులో కొంతమంది నిందితులు ఇంతకు పూర్వం మైనర్ బాలికలు గర్భాలు తీయించినట్లు, సమాచారం ఉందని ఫిర్యాదు చేయడానికి పోలీసుల వద్దకు వెల్లనీయకుండా ప్రజలను భయ భ్రాంతులకు గురి చేసినట్లు సమాచారం అనిందని, దాని మీద కూడా సమగ్ర మైన దర్యాప్తు చేపట్టామన్నారు. ఈ కేసును నిష్పక్షపాతంగా దర్యాప్తు చేసి, పరారీలో ఉన్న నిందితులను పట్టుకునేందుకు ధర్మవరం డిఎస్పి పర్యవేక్షణలో, రామగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ వి. శ్రీధర్ నేతృత్వంలో, ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ బృందాలు శ్రమించి, నిందితులను గుర్తించి, అరెస్టు చేయడం జరిగిందన్నారు . మిగిలిన ముద్దాయిల అరెస్టు కోసం ప్రత్యేక పోలీస్ బృందాలు గాలింపు చర్యలు చేపట్టామని, త్వరలోనే మిగిలిన ఈ కేసులో నిందితులను అరెస్టు చేస్తామని ఎస్పీ వెల్లడించారు. విలేకరుల సమావేశంలో ఎస్పీతో పాటు, ధర్మవరం డిఎస్పి హేమంత్ కుమార్, రామగిరి సిఐ శ్రీధర్, ధర్మవరం టూ టౌన్ సిఐ రెడ్డప్ప, సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థిని తన్మయి హంతకులను కఠినంగా శిక్షించాలి

- ఎస్పి కార్యాలయం ఎదుట బాధితులతో కలిసి ధర్నా నిర్వహించిన వైసిపి శ్రేణులు
- సమగ్ర విచారణ జరిపించాలంటూ ఎస్పీకి వినతిపత్రం అందజేత



ఎస్పీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న వైసిపి శ్రేణులు

**అనంతపురం సిటీ, జూన్ 9 ప్రభాతవార్త**

జిల్లా కేంద్రంలో గిరిజన విద్యార్థిని తన్మయి హత్యకేసు నిందితులను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలంటూ జిల్లా వైసిపి కార్యాలయం ఎదుట తన్మయి కుటుంబీకులతో కలిసి వైసిపి నేతలు ఎస్పీ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. నగర మేయర్ మహ్మద్ వసీం ఆధ్వర్యంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి బిసి రమేష్‌గౌడ్, నగరాధ్యక్షులు చింత సోమశేఖర్‌రెడ్డి, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి తదితరులు పెద్ద ఎత్తున పార్టీ నేతలు, ప్రజా సంఘాలతో కలిసి ధర్నా నిర్వహించారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, నిందితులను కఠినంగా శిక్షించాలని, వీటిపై ఎస్పీ స్పష్టమైన ప్రకటన చేసేంత వరకు ఇక్కడి నుంచి కదిలేది లేదంటూ ధర్నా చేపట్టారు. డిఎస్పీ శ్రీనివాసులు అక్కడికి చేరుకుని ఎస్పీ వద్దకు తీసుకెళ్తామని భరోసా ఇవ్వడంతో ఎస్పీ ఛాంబర్‌కు వెళ్లారు. జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, నగర మేయర్ మహ్మద్ వసీం, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, బిసి రమేష్‌గౌడ్‌తోపాటు బాధిత కుటుంబీకులు ఎస్పీ జగదీష్‌ని కలిశారు. ఈ సందర్భంగా తన్మయి తల్లిదండ్రులు ఎస్పీతో మాట్లాడుతూ.. తమ కుమార్తె కనిపించడం లేదని జూన్ 4న ఫిర్యాదు చేసినా సకాలంలో పోలీసులు స్పందించ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తన కుమార్తెను మాయమాటలు చెప్పి తీసుకెళ్లి ప్రాణం తీశారని, నింధితులను కఠినంగా శిక్షించాలని ఎస్పీని కోరారు. అదే విధంగా వైసిపి నేతలు ఎస్పీతో మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలో దౌర్జన్యాలు అధికమయ్యాయని, కూటమి నేతలు మేయర్ ఛాంబర్‌లోకి దౌర్జన్యంగా ప్రవేశించినప్పుడు, వైసిపి అధికార ప్రతినిధి చింతకుంట మధుపై దాడి చేసినప్పుడు పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని, అప్పుడే పోలీసులు కఠినంగా వ్యవహరించి ఉంటే పోలీసువ్యవస్థ పట్ల భయముండేదని, నిర్లక్ష్యం వహిస్తుండటం వల్లే రెచ్చిపోతున్నారని ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. బాధితకుటుంబానికి న్యాయం చేస్తానని, హత్య కేసులో నింధితులకు కఠినంగా శిక్ష పడేలా చూస్తామని ఎస్పీ భరోసా ఇవ్వడంతో వారు వెనుతిరిగారు. ఈ కార్యక్రమంలో వైసిపి మహిళా విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి కృష్ణవేణి, జిల్లా అధికార ప్రతినిధి చింతకుంట మధు, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్, కార్పొరేటర్లు సంపంగి రామాంజినేయులు, శ్రీనివాసులు, అనిల్‌కుమార్‌రెడ్డి, శేఖర్‌బాబు, కమల్‌భూషణ్, సాకే చంద్రలేఖ, మహిళా నేతలు సుజాత, శోభ, పార్వతి, అంజలి, రాధయాదవ్, ఎస్టీ సెల్ నేతలు రాజునాయక్, శివశంకర్ నాయక్, మాజీ టిటిడి బోర్డు సభ్యులు అశ్వర్థనాయక్, వైసిపి నేతలు ఎద్దుల అమర్‌నాథ్‌రెడ్డి, దాదాఖలందర్, రఫీ, రామచంద్ర, శివయ్య, కుళ్లాయి స్వామి, సాధిక్ తదితరులు పాల్గొన్నారు.



జిల్లా ఎస్పీకి బాధిత కుటుంబీకులతో కలిసి ఫిర్యాదు చేస్తున్న వైసిపి నేతలు









## విజన్ డాక్యుమెంట్ జిల్లా యూనిట్‌తో అన్ని రంగాల్లో ముందడుగు

### - జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



విజన్ డాక్యుమెంట్ యూనిట్‌ను ప్రారంభిస్తున్న సత్యసాయి జిల్లా కలెక్టర్ టిఎస్. చేతన్

**శ్రీ సత్యసాయి జిల్లా, జూన్ 9, ప్రభాతవార్త ప్రతినిధి**

స్వర్ణ ఆంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ జిల్లా యూనిట్‌ను జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ కలెక్టరేట్లో సోమవారం ప్రారంభించారు. కలెక్టరేట్‌లోని జిల్లా ముఖ్య ప్రణాళికా శాఖ కార్యాలయంవద్ద ఈ యూనిట్‌ను ఏర్పాటు చేశారు. దీనిని ప్రారంభించిన అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అమరావతి నుంచి నిర్వహించిన వర్చువల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, సిపిఒ విజయ్ కుమార్ ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వికసిత్ భారత్ కు అనుగుణంగా, స్వర్ణ ఆంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ సాధించేందుకు అన్ని నియోజకవర్గాల్లో యూనిట్ కార్యాలయాలను ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. ఇది అన్ని రంగాల్లో ముందడుగు అని పేర్కొన్నారు. ఇప్పటికే ప్రతి జిల్లాలో జిల్లా, నియోజకవర్గ, మండల, సచివాలయ స్థాయి విజన్ డాక్యుమెంట్లు రూపొందించామని చెప్పారు. రానున్న ఈ ఐదేళ్లలో సాధించే అభివృద్ధితోపాటు, 2047 నాటికి సాధించాల్సిన అభివృద్ధిని కూడా ఈ డాక్యుమెంట్లలో పొందుపరచడం జరిగిందని చెప్పారు. ప్రజల తలసరి ఆదాయాన్ని పెంచడం, ఉద్యోగాలను ఇవ్వడం, మౌలిక వసతులను కల్పించడం, అభివృద్ధి తదితర అంశాలు ఈ యాక్షన్ ప్లాన్‌లో ఉన్నాయని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి విజనరీ ముఖ్యమంత్రిగా పేరుందని, ఆయన రూపొందించిన విజన్ ప్లాన్ భవిష్యత్తులో గొప్ప ఫలితాలను ఇస్తుందని చెప్పారు. ఏడాదిలోనే దీనికి పునాది పడిందని చెప్పారు. ప్రతీ నియోజకవర్గానికీ ఐదుగురు సభ్యుల బృందాన్ని కూడా నియమించామన్నారు. అసమానతలను తొలగించేందుకు పి4 విధానం ఒక మార్గమని అన్నారు.

## విద్యాశాఖ వర్సెస్ ఉపాధ్యాయ సంఘాలు...!

- ఎస్జీటీల వెబ్ కౌన్సిలింగ్‌ను ప్రారంభించిన విద్యాశాఖ
- వెబ్ కౌన్సిలింగ్‌ను వ్యతిరేఖిస్తూ ఆందోళనలకు సంఘాలు పిలుపు
- జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఎదుట దీక్ష ప్రారంభం
- నేడు విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం ముట్టడి



దీక్ష చేస్తున్న ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక నాయకులు

**అనంతపురం న్యూటౌన్, జూన్ 9 ప్రభాతవార్త**

ఎస్జీటీల బదిలీల కౌన్సిలింగ్‌ను మాన్యువల్‌గా నిర్వహించాలని ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. కానీ విద్యాశాఖ మాత్రం వెబ్ కౌన్సిలింగ్‌ను ప్రారంభించింది. దీంతో ఉపాధ్యాయ సంఘాలు ఆందోళనలకు పిలుపునిచ్చాయి.

ఉమ్మడి అనంతపురం జిల్లాలో ప్రభుత్వ, మున్సిపల్, మున్సిపల్ కార్పొరేషన్, ఉర్దూ, జిల్లా పరిషత్‌లో 4283 మంది ఎస్జీటీ టీచర్లు పనిచేస్తున్నారు. ఈ టీచర్లకు ప్రస్తుతం బదిలీలు కొనసాగుతున్నాయి. ఎస్జీటీ టీచర్ల బదిలీలను మ్యానువల్‌గా నిర్వహించాలని రాష్ట్ర విద్యాశాఖ ఉన్నతాధికారులు ఉపాధ్యాయ సంఘాలతో నిర్వహించిన సమావేశంలో ఒప్పుకున్నట్లు నాయకులు చెబుతున్నారు. కానీ విద్యాశాఖ మాత్రం ఎస్జీటీలకు వెబ్ కౌన్సిలింగ్‌ను ఆదివారం నుంచి ప్రారంభిస్తామని శనివారం సాయంత్రం ప్రకటించడంతో ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యాశాఖ నిర్ణయానికి వ్యతిరేఖంగా ఆందోళనలకు పిలుపునిచ్చారు.

అందులో భాగంగా ఆదివారం జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఎదుట భారీగా ధర్నా నిర్వహించారు. సోమవారం కూడా డీఈవో ఆఫీసు ఎదుట దీక్షలను చేపట్టారు. మంగళవారం కూడా కమిషనర్ కార్యాలయం ముట్టడికి పిలుపునిచ్చారు. అయితే విద్యాశాఖ మాత్రం ఆదివారం నుండి ఎస్జీటీల వెబ్ కౌన్సిలింగ్‌ను ప్రారంభించింది. సోమవారం సాయంత్రం నాటికి ప్రభుత్వ, ఉర్దూ,మున్సిపల్, మున్సిపల్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న దాదాపు 460 మంది ఎస్జీటీలు వెబ్ ఆప్షన్లు పెట్టుకున్నారు. వెబ్ ఆప్షన్లు కోసం జెడ్పీ ఎస్జీటీలకు సంబంధించి 500 మంది జాబితాను విడుదల చేయడం జరిగింది. కానీ ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక నాయకులు మాత్రం ఆందోళన బాటపట్టారు. ఇటు విద్యాశాఖ అటు ఉపాధ్యాయ సంఘాలు నాయకులు ఎవరికి వారు తగ్గేదేలేదు అంటూ ముందుకు వెళ్తుండటం గమనార్హం.

### మాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహించాలి :

**ఏపీటీఎఫ్-1938 జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు నాయక్**



ఎస్జీటీల బదిలీలను మాన్యువల్‌గానే నిర్వహించాలని ఉపాధ్యాయ సంఘాలతో విద్యాశాఖ నిర్వహించిన సమావేశంలో కమిషనర్ ఒప్పుకున్నారు. కానీ వెబ్ కౌన్సిలింగ్‌ను ప్రారంభించారు. దీనిని ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక వ్యతిరేఖిస్తుంది. ఎస్జీటీలకు మాన్యువల్‌గానే కౌన్సిలింగ్ నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నాము. సమస్యను పరిష్కరించేంత వరకు పోరాటాలు కొనసాగిస్తుంటాం.

### వెబ్ కౌన్సిలింగ్‌ను వ్యతిరేఖిస్తున్నాం

**యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు గోవిందురాజులు**



ఎస్జీటీల బదిలీల్లో వెబ్ కౌన్సిలింగ్ పెడితే వందలాది ఆప్షన్లు పెట్టుకోవాల్సిన సమయంలో టీచర్లు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. అందువల మాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహించాలని ఉపాధ్యాయ సంఘాలతో విద్యాశాఖ నిర్వహించిన సమావేశంలో కోరడం జరిగింది. అందుకు విద్యాశాఖ కూడా ఒప్పుకుంది. కానీ వెబ్ కౌన్సిలింగ్ పెట్టడం జరిగింది. దీనిని ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక వ్యతిరేఖిస్తుంది.

### ఎస్జీటీలందరికీ వెబ్ కౌన్సిలింగే

**డీఈవో ఎం.ప్రసాద్ బాబు**



ఉమ్మడి అనంతపురం జిల్లాలో ప్రభుత్వ, ఉర్దూ,మున్సిపల్, మున్సిపల్ కార్పొరేషన్, జెడ్పీ పరిధిలో 4283 మంది ఎస్జీటీ టీచర్లు ఉన్నారు. అందులో జెడ్పీ మినహా మిగిలిన మేనేజ్‌మెంట్ల ఎస్జీటీలు అందరూ వెబ్ ఆప్షన్లు పెట్టుకున్నారు. జెడ్పీ ఎస్జీటీలకు కూడా వెబ్ ఆప్షన్లు కోసం 1 నుండి 500 వరకు లిస్టు విడుదల అయ్యింది. అందరూ ఎస్జీటీలకు వెబ్ కౌన్సిలింగ్ ద్వారానే బదిలీలు నిర్వహిస్తున్నాము.

## ఇంటర్ విద్యార్థిని తన్మయి కుటుంబానికి ఎమ్మెల్యే దగ్గుపాటి ఆర్థిక సాయం

- టిడిపి నాయకులు, మహిళా నేతల చేతుల మీదుగా రూ.లక్ష ఆర్థిక సాయం
- జిల్లా ఎస్పితో పాటు బాధిత కుటుంబంతో ఫోన్లో మాట్లాడిన ఎమ్మెల్యే దగ్గుపాటి
- ప్రభుత్వం అండగా ఉంటుందని అధైర్య పడవద్దని భరోసా

**అనంతపురం కలెక్టరేట్, జూన్ 9 ప్రభాతవార్త**

అనంతపురం నగరంలో కీచకుల చేతుల్లో దారుణ హత్యకు గురైన ఇంటర్ విద్యార్థిని తన్మయి కుటుంబానికి అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆర్థిక సాయం చేశారు. ఈ దారుణ సంఘటన తెలుసుకున్న వెంటనే ఎమ్మెల్యే దగ్గుపాటి జిల్లా ఎస్పితో ఫోన్‌లో మాట్లాడారు. దర్యాప్తు వేగవంతం చేసి నిందితుల్ని కఠినంగా శిక్షించేలా చూడాలని కోరారు. ఈ విషయంలో ఎలాంటి రాజీ వద్దని ఆయన సూచించారు. అనంతరం ఎమ్మెల్యే దగ్గుపాటి సూచన మేరకు తెలుగుదేశం పార్టీ నాయకులు, మహిళా విభాగం నాయకులు, ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది తన్మయి ఇంటికి వెళ్లారు. అక్కడ వారి కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే దగ్గుపాటి కూడా తన్మయి తల్లిదండ్రులతో ఫోన్లో మాట్లాడారు. జరిగిన సంఘటన చాలా బాధాకరమని ఖచ్చితంగా ప్రభుత్వం మీకు అండగా వుంటుందన్నారు. మీకు న్యాయం చేసే విధంగా నిందితులను కఠినంగా శిక్షిస్తుందని భరోసా ఇచ్చారు. అలాగే మహిళా నేతల ద్వారా లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి జయరాంనాయుడు, సర్పంచు ఉదయ్, టిడిపి యువనాయకులు సుందర్, బోయపాటి అశోక్, తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్వప్న, తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంఘ తేజస్విని, తెలుగు మహిళలు మహేశ్వరి, కంఠాదేవి, ఫరీదా, వరాలమ్మ, అలివేలమ్మ, అయేషా, మాధవి, తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందచేస్తున్న దృశ్యం

### ఇంటర్ విద్యార్థిని హత్య సంఘటనలో

## పోలీసులు అదుపులో ఇద్దరు

- సంఘటనా స్థలంలో క్లూస్ టీమ్స్‌తో పరిశీలన
- సంఘటనపై జిల్లా ఎస్పీతో మాట్లాడిన హోం మంత్రి
- జిల్లా ఎస్పీ కార్యాలయం వద్ద వైసీపీ నిరసన

**అనంతపురం, జూన్ 9 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురం నగరంలోని రామకృష్ణ కాలనీకి చెందిన ఇంటర్మీడియట్ విద్యార్థిని తన్మయ (19)దారుణ హత్య సంఘటనలో ఇద్దరు కిరాతకుల్ని పోలీసులు అదుపులో తీసుకొని విచారిస్తున్నారు. ఈ సంఘటనలో నరేష్, దినేష్ అనే యువకులపై అనుమానంతో పోలీసులు అదుపులో తీసుకొని వివిధ కోణాల్లో విచారణ చేపట్టినట్లు సమాచారం.

తన్మయను దారుణంగా ఎందుకు హత్య చేశారు? గుర్తుపట్టలేని స్థితిలో ఉండేవిధంగా మొహం పైనే బీరు బాటిల్స్‌తో ఎందుకు కొట్టి హత్య చేశారు? మూడవ తేదీ నుంచి ఎక్కడికి తీసుకెళ్లారు ? హత్యకు గల కారణాలు ఏమిటన్నది వివిధ కోణాల్లో అనంతపురం వన్ టౌన్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ సంఘటన రాష్ట్రంలోనే చర్చనీయాంశం కావడంతో రాష్ట్ర హోం శాఖ మంత్రి అనిత స్పందిస్తూ జిల్లా ఎస్పీ జగదీష్‌తో మాట్లాడి కేసును వేగవంతం చేయాలని ఇందుకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఇంటర్ రెండవ సంవత్సరం చదివే విద్యార్థి తన్మయిను దారుణంగా హత్య చేయడాన్ని రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు నారా లోకేష్, సవిత తదితరులు వేరు, వేరు ప్రకటనలలో తీవ్రంగా ఖండించారు.



## రేపే అన్నదాతల పండుగ ఏరువాక

### - వ్యవసాయ పనులకు శుభారంభం

**శెట్టూరు, జూన్ 09, ప్రభాతవార్త**

***నాగరికత ఎంతగా ముందుకు సాగినా.. నాగలి లేనిదే పని జరగదు. రైతు లేనిదే పూట గడవదు. అలాంటి వ్యవసాయానికి సంబంధించిన పండుగే ఏరువాక పౌర్ణమి. దీనినే హలపౌర్ణమి అని కూడా అంటారు. ఇంతకీ ఈ ఏరువాక పౌర్ణమి విశిష్టత ఏమిటి. దాన్ని ఈ రోజునే ఎందుకు చేసుకుంటారు అంటే...***

వైశాఖ మాసం ముగిసి జ్యేష్ఠం మొదలైన తరువాత వర్షాలు కురవడం మొదలవుతాయి. ఒక వారం అటూ ఇటూ అయినా కూడా, జ్యేష్ఠ పౌర్ణమినాటికి తొలకరి పడక మానదు. భూమి మెత్తబడకా మానదు. అంటే నాగలితో సాగే వ్యవసాయపు పనులకు ఇది శుభారంభం అన్నమాట. అందుకనే ఈ రోజున ఏరువాక అంటే దుక్కిని ప్రారంభించడం అనే పనిని ప్రారంభిస్తారు. అయితే జ్యేష్ఠ శుద్ధ పౌర్ణమి వరకూ ఎందుకు ఆగడం. ఖాళీగా ఉంటే కాస్త ముందర నుంచే ఈ దుక్కిని దున్నేయవచ్చు కదా అన్న అనుమానం రావచ్చు. ఎవరికి తోచినట్లు వారు తీరికని బట్టి వ్యవసాయాన్ని సాగిస్తే ఫలితాలు తారుమారైపోతాయి. సమిష్టి కృషిగా సాగేందుకు, పరాగ సంపర్కం ద్వారా మొక్కలు ఫలదీకరణం చెందేందుకు, రుతువుకి అనుగుణంగా వ్యవసాయాన్ని సాగించేందుకు... ఇలా రకరకాల కారణాలతో ఒక వ్యవసాయిక క్యాలండర్‌ను ఏర్పరిచారు మన పెద్దలు. అందులో భాగమే ఈ ఏరువాక పౌర్ణమి. కొంతమంది అత్యుత్సాహంతో ముందే పనిని ప్రారంభించకుండా, మరికొందరు బద్ధకించకుండా ఈ రోజున ఈ పనిని చేపట్టక తప్పదు. వ్యవసాయ పనిముట్లకు పూజలు... ఏరువాక పౌర్ణమి రోజు వ్యవసాయ పనిముట్లు అన్నింటినీ కడిగి శుభ్రంచేసుకుంటారు రైతులు. వాటికి పసుపు కుంకుమలు అద్ది పూజించుకుంటారు. ఇక ఎద్దుల సంగతైతే చెప్పనక్కర్లేదు. వాటికి శుభ్రంగా స్నానం చేయించి, వాటి కొమ్ములకు రంగులు పూస్తారు. కాళ్లకు గజ్జలు కట్టి, పసుపుకుంకుమలతో అలంకరించి హారతులిస్తారు. పొంగలిని ప్రసాదంగా చేసి ఎద్దులకు తినిపిస్తారు.

ఇక ఈ రోజున జరిగే తొలి దుక్కిలో కొందరు తాము కూడా కాడికి ఒక పక్కన ఉండి ఎద్దుతో సమానంగా నడుస్తారు. వ్యవసాయ జీవనంలో తమకు అండగా నిలిచి, కష్టసుఖాలను పాలుపంచుకునే ఆ మూగ జీవాల పట్ల ఇలా తమ అభిమానాన్ని వ్యక్తం చేస్తారు. ఇక ఏరువాక సాగుతుండగా, అలుపు తెలియకుండా పాటలు పాడుకునే సంప్రదాయమూ ఉంది. అందుకనే ఏరువాక పాటలు, నాగలి పాటలకి మన జానపద సాహిత్యంలో గొప్ప ప్రాముఖ్యత ఉంది. జ్యేష్ఠ మాసంలో మొదలయ్యే నైరుతి రుతుపవనాల ప్రభావం ఇంచుమించు భారతదేశమంతటా ఉంటుంది. మన దేశంలోని దాదాపు 80 శాతం వర్షపాతం ఈ నైరుతి వల్లనే ఏర్పడుతుంది. కాబట్టి ఈ ఏరువాక పౌర్ణమిని దేశమంతటా జరుపుకుంటారు. పున్నమి నాడు పూజలు చేయడం వల్ల ఆ సంవత్సరం అంతా పంటలు సమృద్ధిగా పండుతాయని అన్నదాతలు విశ్వసిస్తారు.

# పిడుగుపాటుకు నలుగురికి స్వల్ప గాయాలు




బాధితులకు చికిత్సలు అందిస్తున్న దృశ్యం

**హిందూపురం జూన్ 9 ప్రభాతవార్త**

హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని మోతుకుపల్లి గ్రామ శివారులలో సోమవారం సాయంత్రం పిడుగుపాటుకు నలుగురు యువకులు స్వల్పంగా గాయపడ్డారు. సాయంత్రం నాలుగు గంటల నుంచి ఉరుములు పిడుగులతో కూడిన వర్షం హిందూపురంలో కురిసింది. ఇదే గ్రామానికి చెందిన వంశీ(24), తరుణ్ (18), రాకేష్ (18), ప్రణీత్ (24) లు వర్షంలో తడిసిపోకుండా ఉండేందుకు చింతచెట్టు కింద నిల్చున్నారు. అత్యంత సమీపంలో ఉన్న టెంకాయ చెట్టుపై పిడుగు పడడంతో దాని ప్రభావం ఈ నలుగురిపై కూడా పడింది. ఇద్దరు యువకులకు మెడ, ఎద, కడుపు భాగాలలో స్వల్పంగా గాయాలు అయ్యాయి. విషయం తెలుసుకున్న స్థానిక తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ చంద్రమోహన్ యాదవ్, పలువురు గ్రామస్తులు హుటాహుటిన బాధితులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధితులకు సత్వర వైద్య చికిత్సలు అందించాలని చంద్రమోహన్ డాక్టర్లతో చర్చించారు. తమ కళ్ళముందే భారీ శబ్దం చేస్తూ పిడుగు పడడం చూసిన ఆ యువకులు షాక్ గురయ్యారు.

# త్వరలో మంత్రి చేతుల మీదుగా అమరాపురం వక్క మార్కెట్ భూమి పూజ




ప్రమాణస్వీకారం చేస్తున్న రత్నశ్రీ చంద్రశేఖర్,విరుపక్ష

**అమరాపురం జూన్ 9 ప్రభాతవార్త**

అమరాపురం నందు త్వరలో వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు చేతులమీదుగా వక్క మార్కెట్ కుభూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామిలు తెలిపారు. మడకశిరవ్యవసాయ మార్కెట్ యార్డ్ పాలకమండలి డైరెక్టర్లుగా అమరాపురం మండలం నుండి గౌడన కుంట గ్రామానికి చెందిన విరూపాక్ష, అమరాపురం పట్టణానికి చెందిన ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ గుప్తా సతీమణి రత్న శ్రీలు సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీలు మాట్లాడుతూ అమరాపురం మండలంలో 10 ఎకరాల్లో విస్తారంగా సబ్ మార్కెట్ యార్డును వక్క మరియు చింతపండు,పత్తి తదితర వస్తువులకు మార్కెట్ సౌకర్యాన్ని కల్పిస్తామని వారు పేర్కొన్నారు. అనంతరం మార్కెట్ పాలక మండలి డైరెక్టర్లుగా రత్నశ్రీ, విరుపాక్ష లు ప్రమాణ స్వీకారాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమం నందు టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, టిడిపి మండల కన్వీనర్ గణేష్, మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి, జడ్పిటిసి పిఆర్ నరసింహమూర్తి, శివరుద్రప్ప, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు జయకుమార్, మాజీ ఎంపీపీ కృష్ణమూర్తి, పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు రఘు, శివకుమార్ యాదవ్, టిడిపి సీనియర్ నాయకులు ప్రసాద్, దాదా పీర్, అమరాపురం నాగరాజు,ఆయకట్టు ప్రెసిడెంట్లు నరసింహమూర్తి, తిప్పేస్వామి, బిజెపి నాయకులు ఎన్ ఆర్ హనుమంతరాయప్ప, డీలర్ల సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, ఉపాధ్యక్షుడు స్టూడియో హనుమంతు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చెన్నప్ప, డీలర్ జయప్ప, మాజీ ఎంపీటీసీ లింగరాజు, మంజునాథ్ యాదవ్, కుమార్ స్వామి, గొల్లమారనపల్లి రామచంద్రప్ప,తమ్మరాయప్ప,చంద్రశేఖర్ గౌడ్, సప్లయర్ రఘు, ఈరలింగప్ప,తమ్మదేపల్లిహనుమంతరాయ,కన్వీనర్ నాగరాజు పాల్గొన్నారు.

# విశాఖ ఉక్కుప్రైవేటీకరణ చేయొద్దు - సిఐటియు



నిరసన వ్యక్తం చేస్తున్న సిఐటియు, ప్రజా సంఘాల నాయకులు

**చిలమత్తూరు, జూన్ 9 ప్రభాతవార్త**

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ సిఐటియు అనుబంధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సర్కిల్లో కార్మికులు సోమవారం నిరసన చేపట్టారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు నినాదాలతో కార్మికులు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం దాదాపు మూడు సంవత్సరాలుగా కార్మికులు ఆందోళన పోరాటాల నిర్వహిస్తున్నా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి ఏమాత్రం చలనం లేదని తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విశాఖ ఉక్కును నిర్వీర్యం చేసే విధంగా సొంత గనుల కేటాయించకుండా నష్టాల బాటలోకి తెచ్చి ప్రైవేటీకరణ చేస్తున్నందని ధ్వజమెత్తారు. దేశంలోని నవరత్నాలు లాంటి కంపెనీలన్నీ ఆదానీ, అంబానీలకు దారాదత్తం చేసే విధంగా బిజెపి ప్రభుత్వం కుట్రలు చేస్తోందని విమర్శించారు. ఈ ప్రైవేటీకరణ వల్ల ఉద్యోగ భద్రత, ప్రజల ఆర్థిక హక్కులు దెబ్బతింటామని ప్రభుత్వం ప్రజల మనోభావాలను పట్టించుకోకపోతున్నారని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రామచంద్ర, ప్రవీణ్‌కుమార్, సుధాకర్, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

### షైనింగ్ స్టార్‌లో మెరిసిన

# శ్రీసాయి యేసు విద్యార్థులు

**చిలమత్తూరు, జూన్ 9 ప్రభాతవార్త**



విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందచేస్తున్న డివైఇఒ పద్మప్రియ

10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి అత్యధిక మార్కులు పొందిన చిలమత్తూరు శ్రీసాయి యేసు విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు ప్రభుత్వం నిర్వహించిన షైనింగ్ స్టార్‌లో మెరిశారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో సోమవారం కొత్తచెరువులో నిర్వహించిన షైనింగ్ స్టార్ కార్యక్రమంలో విద్యార్థుల ప్రతిభకు ప్రోత్సాహకాలను అందచేశారు. ఈ ఏడాది వెలువడిన 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో ఎస్ఎస్‌వైవిఎన్ పాఠశాలకు చెందిన రక్షితరెడ్డి (589), హర్షితరెడ్డి (585), నందిని (576) మార్కులతో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉత్తీర్ణత సాధించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో జిల్లా విద్యాశాఖ వినూత్నంగా చేపట్టిన షైనింగ్ స్టార్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమానికి పాఠశాలకు చెందిన ఈ ముగ్గురు విద్యార్థులు ఎంపికయ్యారు. దీంతో వారిని విద్యాశాఖ అధికారులు అభినందిస్తూ ఒక్కొక్క విద్యార్థికి 20 వేల రూపాయలను ప్రోత్సాహకంగా అందచేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు పాఠశాల ఎల్లప్పుడూ కృషి చేస్తుందన్నారు. తల్లిదండ్రులకు గౌరవం తీసుకొచ్చిన విద్యార్థులను ఆయన హృదయపూర్వకంగా అభినందించారు.

# పార్టీ బలోపేతమే లక్ష్యంగా ముందుకెళ్లాలి

**ప్రజల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేయాలి.: ఎమ్మెల్యే రాజు**



పార్టీ క్యాంప్ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో చర్చిస్తున్న ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

**మడకశిర టౌన్ జూన్ 9 ప్రభాతవార్త**

మడకశిర నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు అవసరమైన విధంగా ప్రయత్నిస్తున్నామని, దీనికి పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడా సహకరించాలని స్థానిక శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండమల తిప్పేస్వామిలు అన్నారు. మడకశిరలోని పార్టీ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, డాక్టర్ శ్రీనివాసమూర్తి,లతో కలిసి నియోజకవర్గ ముఖ్య నేతలతో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు. పార్టీ అంతర్గత విషయాలపై ఎమ్మెల్యే చర్చించారు. నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ఎమ్మెల్యేతో నాయకులు చర్చించారు. నియోజకవర్గంలో ఎలాంటి సమస్యలు లేకుండా చూడడంలో నాయకులు ముఖ్యమైన పాత్ర పోషించాలని ఎమ్మెల్యే కోరారు. అదేవిధంగా నియోజకవర్గ ప్రజలకు అన్ని వేళలా నాయకులు అండగా నిలవాలని కోరారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని, వాటిని సకాలంలో పరిష్కరించాలని సూచించారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా మడకశిర నాయకులు పనిచేయాలని, ప్రజల ఆదరణ పొందాలని కోరారు. గ్రామస్థాయిలో పరిష్కారం కాని సమస్యలను తన దృష్టికి తెచ్చి, పరిష్కరించేందుకు నాయకులు ముందుండాలని తెలిపారు. పార్టీ పిలుపు మేరకు నియోజకవర్గంలో చేపట్టే కార్యక్రమాల్లో నాయకులు, కార్యకర్తలు చురుగ్గా పాల్గొనాలని పేర్కొన్నారు. జూన్ 12కు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తికాబోతుందని పార్టీ నేతలకు ఎమ్మెల్యే గుర్తు చేశారు. రానున్న నాలుగేళ్ల నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకెళ్లాలని, టీడీపీ అభ్యున్నతికి, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కాంక్షించారు. ఈ సమావేశంలో మండల కన్వీనర్లు లక్ష్మీనారాయణ, దాసి రెడ్డి,కౌన్సిలర్లు నరసింహరాజు,ఉమాశంకర్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

# మార్కెట్ యార్డు డైరెక్టర్లుగా ప్రమాణ స్వీకారం




ప్రమాణ చేస్తున్న శివరాములు, శిల్ప కెంచు యాదవ్

**అగళి, జూన్ 9 ప్రభాతవార్త**

మార్కెట్‌యార్డు చైర్మన్‌గా గురుమూర్తి, మార్కెట్‌యార్డు డైరెక్టర్లుగా మండల కేంద్రానికి చెందిన శివరాములు, మధూడి, గొల్లహట్టి గ్రామానికి చెందిన శిల్ప కెంచు యాదవ్‌లు సోమవారం మడకశిర మార్కెట్‌యార్డులో ప్రమాణ స్వీకారం చేశారు. మడకశిర ఎమ్మెల్యే, టిటిడి బోర్డు మెంబర్ ఎంఎస్.రాజు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మార్కెట్‌యార్డు చైర్మన్, డైరెక్టర్లు యార్డు అభివృద్ధికి, రైతుల సంక్షేమానికి కృషి చేయాలని తెలిపారు. రైతులు పండించిన వేరుశనగ, చింత, వక్క, మిర్చి తదితర పంటలకు స్థానికంగానే మార్కెటింగ్ సౌకర్యం కలిపించి యార్డు అభివృద్ధి చెందే విధంగా కృషి చేయాలని తెలిపారు. ఎప్పుడు రైతు సంక్షేమానికి, అభివృద్ధికి పాటు పడాలన్నారు.

# యోగాంధ్ర కార్యక్రమంపై అవగాహన ప్రోగ్రామ్స్

**- గోరంట్లలో యోగాసనాలు, ర్యాలీ**




ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**గోరంట్ల, జూన్ 9 ప్రభాతవార్త**

యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా గోరంట్లలోని మాధవరాయ ఆలయ ప్రాంగణంలో సోమవారం ప్రాణాయామం, ఆసనాలు, సూర్యనమస్కారాలు, ధ్యానం కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అక్కడి నుండి బస్‌స్టాండ్ సర్కిల్ వరకు ఆరోగ్యమే మహాభాగ్యం, యోగా చేయండి ఆరోగ్యంగా జీవించండి, శరీరాన్ని మనసును ఏకం చేసే ఏకైక సాధనం యోగా అని స్లోగన్స్ పలుకుతూ ర్యాలీగా వెళ్ళి అక్కడ మానవహారంగా ఏర్పడి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిద్ధ సమాధి యోగా గురువులు సురేష్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ భక్తవత్సలం, జవులి లక్ష్మినారాయణ, గాజుల రమేష్, రత్నయ్యశెట్టి, కట్టా నారాయణ, రామచంద్ర, గీతాంజలి స్టూడియో లక్ష్మినారాయణ, బాలాజీ ప్రసాద్, సురేష్, రమేష్, నరసింహులు, క్రిష్టప్ప, గణేష్, ఉపాధ్యాయులు, పంచాయతీ సిబ్బంది, గోరంట్ల ప్రజలు, మహిళలు, పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

# బావిలో దూకి మహిళ ఆత్మహత్య

**లేపాక్షి, జూన్ 9 ప్రభాతవార్త**



మృతి చెందిన సవిత

మండలంలోని తిరుమల దేవరపల్లి గ్రామంలో సోమవారం ఒక మహిళ కడుపునొప్పి తాళలేక ఆత్మహత్య చేసుకుంది. హెడ్ కానిస్టేబుల్ గంగాధర్ తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. ఆదినారాయణ అనే వ్యక్తి తన భార్య సవితకు కడుపునొప్పి వుండడంతో అనేక ఆసుపత్రుల్లో చికిత్స చేయించాడు. అయినా ఎంతకీ కడుపునొప్పి తగ్గలేదు. సోమవారం తిరిగి కడుపునొప్పి రావడంతో భరించలేక సవిత గ్రామ సమీపంలోని బావిలోకి దూకి ఆత్మహత్య చేసుకుంది. సోమవారం ఉదయం అటుగా బావి వద్దకు వెళ్లిన కొందరు మృతదేహాన్ని చూసి పోలీసులకు విషయాన్ని తెలియచేశారు. వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

# సీనియర్,జూనియర్ అసిస్టెంట్‌లు బదిలీ

**కొత్తచెరువు జూన్ 09 ప్రభాతవార్త.**

విద్యాశాఖ సాధారణ బదిలీల్లో భాగంగా అనంతపురం విద్యాశాఖ అధికారి కార్యాలయంలో పనిచేస్తున్న ఎడు మంది సీనియర్ అసిస్టెంట్లు , ఇద్దరు జూనియర్ అసిస్టెంట్లు సత్యసాయి జిల్లా డీఈఓ కార్యాలయానికి బదిలీ చేయడం జరిగింది బదిలీ అయిన ఉద్యోగులు ఈనెల 10వ తేదీ బాధ్యతలు స్వీకరించినట్లు. డిఇఓ జి కృష్ణప్ప తెలిపారు. జిల్లాకు బదిలీ అయిన ఉద్యోగుల వివరాలు సీనియర్ అసిస్టెంట్ లు ఎస్ జిలాన్ భాష , టీ పెద్దయ్య, ఆర్ .అనిల్ కుమార్ నాయక్ , ఎస్ సబీనా బేగం కే. పార్థసారథి డిఇఓ ఆఫీస్ కి బదిలీ అయ్యారు ఏ మధుసూదన్ రావు, ఏ. రామాంజనేయులు సమగ్ర శిక్ష సత్య సాయి జిల్లాకు బదిలీ అయ్యారు అలాగే జూనియర్ అసిస్టెంట్లు అనిల్ కుమార్ ,రమేష్ డీఈఓ ఆఫీస్ కి బదిలీ అయ్యారు ఈనెల 10వ మంగళవారం తమ విధులలో బాధ్యతలు స్వీకరిస్తారని డీఈవో తెలిపారు

# ధర్మవరంలోని అక్రమ కట్టడాలను తొలగించాలి

**అర్హులైన కార్మికులకు నూతన ఇంటి పట్టాలు ఇవ్వాలి.**
**స్థలాలు అన్యక్రాంతం చేసిన వారిపై 420 కేసులు నమోదు చేయాలి.**
**ప్లంబర్ కార్మికుల డిమాండ్.**




ఆర్డీవో, ఎమ్మార్వోకు వినతిపత్రం ఇస్తున్న కార్మికులు.

**ధర్మవరం,మే 9, ప్రభాతవార్త**

ధర్మవరం పట్టణంలో 6502,సర్వే నెంబర్ లో ప్లంబర్స్ అండ్ ఎలక్ట్రిషన్స్ కార్మికులకు అన్యాయం జరిగింది. అర్హులైన కార్మికులకు పట్టాలు ఇవ్వకుండా అనర్హులైన వారందరికీ పట్టాలు ఇచ్చారని, గత మూడు నెలలుగా ధర్మవరంలోని 650.2 సర్వేనెంబర్ లో జరిగిన అవినీతి అక్రమాలపై విచారణ చేపట్టాలని రెవెన్యూ అధికారులను కోరడం జరిగిందని, ఈరోజు రెవెన్యూ అధికారులు స్పందించి కార్మికుల దగ్గరకు వచ్చి మీ న్యాయమైన డిమాండ్లు నెరవేరుస్తామని, అనర్హులైన వారి పట్టాలను రద్దుచేసి నిజమైన కార్మికులకు వెంటనే పట్టాలు మంజూరు చేస్తామని తెలిపారన్నారు. మొత్తం 76 పట్టాలను ధర్మవరం ఆర్డీవో గారు రద్దు చేశారని, అన్యాక్రాంతం చేసిన వారిపై 420 కేసులు నమోదు చెయ్యాలని, అలాగే కార్మికులకి ఇళ్ల పట్టాలిచ్చి వారికి న్యాయం జరిగే విదంగా చర్యలు తీసుకోవాలని, ధర్మవరం ఆర్డీవో మహేష్‌కు, తహశీల్దార్ నటరాజ్‌కు వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటనారాయణ, జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకటస్వామి, యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సకల రాజా, నంబర్స్ అండ్ ఎలక్ట్రిషన్స్ కార్మిక సంఘం అధ్యక్షులు గోవిందరాజు, కార్యదర్శి అన్నం లక్ష్మీనారాయణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆంజనేయులు, తాజుద్దీన్, రామసుబ్బయ్య,రామకృష్ణ, సురేంద్ర, నాగేంద్ర,చిన్న, పీరా, జనార్ధన్, మహిళా సమైక్య లీడర్స్ లింగమ్మ,ఈరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# యోగా తోనే ఒత్తిడికి ఉపశమనం

**- డిపిఓ ఎంపీడీవో, ప్రజా ప్రతినిధులు, నాయకులు.**



యోగా పై ప్రజలకు అవగాహన కోసం గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు. ప్రజా ప్రతినిధులు నాయకులు

**అనంతపురం రూరల్, జూన్ 09 ప్రభాతవార్త**

అనంత రూరల్ మండలం రాచనాపల్లి గ్రామంలో నివసించే ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా ప్రతిరోజు ప్రతి ఒక్కరు యోగ చేయడం వల్ల ఆరోగ్యం పదిలంగా ఉంచుకోవడంతో పాటు ఒత్తిడి నుంచి ఉపశమనం పొందవచ్చని గ్రామ సర్పంచ్ ఆంజనేయులు యాదవ్, ఎంపీటీసీ కృష్ణారెడ్డి, డిపిఓ నాగరాజు నాయుడు, ఎంపీడీవో దివాకర్, మండల కన్వీనర్ సూర్యనారాయణ, గ్రామ అధ్యక్షుడు మంజునాథ్, రాప్తాడు మార్కెట్ డైరెక్టర్ బుల్లెట్ రఫీ, తెలియజేశారు. సోమవారం రాచానపల్లి గ్రామ పంచాయతీ లో నివసించే ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి గ్రామం లో ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నెలరోజులపాటు మే 21 నుంచి జూన్ 21 వరకు జిల్లాలో యోగా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఈయోగాతో మానసిక ప్రశాంత ఆనందం, ఆరోగ్యం పదిలంగా ఉంచుకోవడం తో పాటు ఒత్తిడి నుంచి ఉపశ మనం పొందవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆంజనేయులు యాదవ్, ఎంపీటీసీ కృష్ణారెడ్డి, మండల కన్వీనర్ సూర్యనారాయణ, గ్రామ కమిటీ అధ్యక్షులు మంజునాథ్, రాప్తాడు మార్కెట్ డైరెక్టర్ బుల్లెట్ రఫీ, పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ రఫీ, టిడిపి నాయకులు, కార్యకర్తలు, సచివాలయ ఉద్యోగులు, డిఫెన్స్ అకాడమిక్‌లో శిక్షణ పొందుతున్న విద్యార్థులు, ప్రజలు, కార్మికులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**- విత్తన వేరుశనగ కాయల పంపిణీలో రాగే మురళీమోహన్.**



రైతులకు విత్తన వేరుశనగ కాయలను పంపిణీ చేస్తున్న దృశ్యం

**అనంతపురం రూరల్, జూన్ 09 ప్రభాతవార్త**

రాష్ట్రంలోనే రైతుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందని టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ రాగే మురళి మోహన్ తెలిపారు. సోమవారం అనంత రూరల్ మండలం ఆకుతోటపల్లి పంచాయతీలోని రైతు సేవా కేంద్రం లో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సబ్సిడీ కింద అందజేస్తున్న విత్తన వేరుశన కాయలను ఆయన రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గురు ప్రసాద్ ,యూనిట్ ఇన్చార్జ్ చట్ట సూరి,ఎంపీఈఓ పావని, రైతులు ఈశ్వరయ్య పెద్దయ్య ఆదిశేషయ్య రామ్మోహన్ రెడ్డి, వెంకటేష్ కృష్ణయ్య,ఉమాపతి తదితరులు పాల్గొన్నారు

# యోగ పై ప్రజలకు అవగాహన ర్యాలీ




కాలనీలో యోగా ఆంధ్ర పై ర్యాలీ చేస్తున్న దృశ్యం.

**అనంతపురం రూరల్, జూన్ 09 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగా ఆంధ్ర పై కక్కల పల్లి కాలనీ పంచాయతీలోని పలు కాలానిలో నివసించే ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందని గ్రామ సర్పంచ్ తేజస్విని చంద్రమోళి, డాక్టర్ మనోజ్ కుమార్, సచివాలయ కార్యదర్శి పవన్ కుమార్ తెలిపారు. యోగ ఆంధ్ర కార్యక్రమంలో బాగంగా ఏమ్మెల్యే పరిటాల సునీత, మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు సోమవారం అనంతపురం రూరల్ మండలం కక్కల పల్లి కాలనీ గ్రామ పంచాయతీ సచివాలయం 3 పరిధిలో ర్యాలీ చేపట్టడం జరిగింది. కార్యక్రమంలో యోగా గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ తేజస్విని చంద్రమోళి, డాక్టర్ మనోజ్ కుమార్, సచివాలయ కార్యదర్శి పవన్ కుమార్, సచివాలయ ఉద్యోగులు, స్థానిక నాయకులు, ఆశ కార్యకర్తలు, పంచాయితీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# నేడు వేరుశెనగ విత్తన కాయల పంపిణీ

**అమరాపురం జూన్ 9 ప్రభాతవార్త**



వ్యవసాయ అధికారి మంజునాథ్

అమరాపురం మండలంలోని రైతు సోదరులకు నేడు అనగా మంగళవారం మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో విత్తన వేరుశెనగ కాయల పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి మంజునాథ్ తెలిపారు. కావున ఇప్పటివరకు రైతు సేవ కేంద్రాల్లోరిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులందరూ రైతు సేవ కేంద్రానికి వెళ్లి విత్తన వేరుశనగ తీసుకోవాలని ఆయన కోరారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగాంధ్ర దినోత్సవము

**ర్యాలీ నిర్వహించిన అధికారులు**




యోగాంధ్ర ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, నాయకులు

**బత్తలపల్లి,జూన్ 9 ప్రభాతవార్త**

మండల కేంద్రంలో అంతర్జాతీయ యోగాంధ్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సోమవారం బాలుర ఉన్నత పాఠశాల నుండి ఎంపీడీవో నరసింహనాయుడు ఆధ్వర్యంలో నాయకులు అధికారులు వీధులలో ర్యాలీ నిర్వహించారు. నాలుగురోడ్ల కూడలిలో మానవహారంగా ఏర్పడి యోగా కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ నరసింహనాయుడు మాట్లాడుతూ ప్రజలు ప్రతి దినము యోగా కార్యక్రమంలో పాల్గొని ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలన్నారు. యోగ సాధనతో మానసిక రుగ్మతలు తొలగిపోతాయన్నారు. ఈ సందర్భంగా యోగ సాధన పై పలు సూచనలు, సలహాలు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారి క్రిష్టప్ప,పరిపాలన అధికారి శ్రీనివాసులు,కార్యాలయ సిబ్బంది,సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి నారాయణస్వామి, టిడిపి నేతలు జక్కంపూడి నాగభూషణ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ముల్లగూరు అయ్యప్ప, నెట్టెం రమణ,ధ్యాన మాస్టర్ మదనాపు కొండన్న పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం స్వాధీనం

**బత్తలపల్లి, జూన్ 9 ప్రభాతవార్త**



స్వాధీనం చేసుకున్న రేషన్ బియ్యం తో అధికారులు

మండల కేంద్రంలో అక్రమంగా ఇంటిలో నిలువచేసిన రేషన్ బియ్యాన్ని విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ అధికారులు, రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు మండల కేంద్రంలోని బృందావనం కాలనీలో నివాసముంటున్న మల్లికార్జున నాయక్ అక్రమంగా తన ఇంటిలో ప్రభుత్వం పేదలకు అందిస్తున్న రేషన్ బియ్యాన్ని కలిగి ఉన్నాడని అనంతపురం రీజినల్ విజిలెన్స్ అధికారులకు సమాచారం వచ్చిందన్నారు. దీంతో విసిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు, బత్తలపల్లి రెవెన్యూ అధికారులు మల్లికార్జున నాయక్ ఇంటిని తనిఖీ చేశారన్నారు. ఈ తనిఖీలలో ఇంటిలో అక్రమంగా నిల్వ ఉంచుకున్న 7కేజీల స్టోర్ బియ్యంను గుర్తించారన్నారు. బియ్యంను ప్రజల నుండి 1 కేజీ బియ్యాన్ని రూ. 18లకు కొని వాటిని బెంగ ళూరులో రూ. 24ల ప్రకారం విక్రయించేందుకు అక్రమంగా నిల్వ చేశారన్నారు. అక్రమంగా నిలువ చేసిన బియ్యాన్ని స్వాధీనం చేసుకుని నిందితుడిపై తాసిల్దార్ స్వర్ణలత ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తాసిల్దార్ ఫిర్యాదు మేరకు మల్లికార్జున పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడులలో బత్తలపల్లి సి ఎస్ డి టి రామకృష్ణ, విజిలెన్స్ ఎస్సై గోపాలుడు, రీజినల్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ రవీంద్రనాథ్, విఆర్ఓ చెన్నకేశవ ప్రసాద్ పాల్గొన్నారు.

# అరుగురికి షైనింగ్ స్టార్స్ అవార్డులు



సైనింగ్ స్టార్స్ ఆవార్డుకు ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులు

**బత్తలపల్లి, జూన్ 9 ప్రభాతవార్త**

మండలానికి చెందిన అరుగురు విద్యార్థులు షైనింగ్ స్టార్స్ అవార్డుకు ఎంపికైనట్లు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. సోమవారం వారు విలేకర్లతో మాట్లాడుతూ కొత్తచెరువు డీఈఓ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులకు ఆవార్డులను పంపిణీ చేసినట్లు తెలిపారు. వారిలో కప్పల అజయ్ కుమార్(జెడ్పీ హైస్కూల్, నల్లబోయనపల్లి, బండి హర్షవర్ధన్నాయి(శ్రీజ్యోతి హైస్కూల్, బత్తలపల్లి), బత్తల మమతాదేవి(శ్రీవిజేత ఇంగ్లీష్ మీడియం, బత్తలపల్లి), పర్వతనేని అరుణ్మయ్ (శ్రీవిజేత ఇంగ్లీష్ మీడియం స్కూల్, బత్తలపల్లి), మాతంగి హేమలత (షిర్డీసాయి(విద్యాదరి) హైస్కూల్, బత్తలపల్లి), సాకే హేమ (కేజీబీవీ సంజీవపురం) ఆవార్డు అందుకున్నట్లు తెలిపారు. వారికి మెడల్ తో పాటు ప్రశంసా పత్రం, రూ.20వేలు నగదు బహుమతిని అందించినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా విద్యార్థులు భవిష్యత్తులో బాగా చదివి ఉన్నత శిఖరాలను ఆదిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఎమ్మార్సీ కార్యాలయ సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

# మంత్రి సత్యకుమార్ ఉమ్మడి జిల్లా పర్యటన

**ధర్మవరం, మే9(ప్రభాతవార్త)**



రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ అనంతపురం ,ధర్మవరం నియోజకవర్గాలలో ఈనెల 10,11వ తేదీలలో రెండు రోజులపాటు పర్యటిస్తారని మంత్రి వ్యక్తిగత కార్యదర్శి హరీష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 10 మంగళవారం : ఉదయం 10:30 నిమిషాలకు తాడిమర్రి మండల కేంద్రంలోని నూతనంగా నిర్మించిన తహశీల్దార్ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం మండల కేంద్రంలోని నూతనంగా నిర్మించిన పబ్లిక్ హెల్త్ యూనిట్ బ్లాక్ ను కూడా ప్రారంభిస్తారన్నారు, మధ్యాహ్నం 12:30 నిమిషాలకు అనంతపురం యెర్రా ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటుచేసిన ఏబీవీపీ అభయస వర్గం సమావేశంలో పాల్గొంటారని తెలిపారు. రెండవ రోజు జూన్ 11 బుధవారం ఉదయం 6:30 నిమిషాలకు ధర్మవరం కాలేజ్ గ్రౌండ్ లో యోగా కార్యక్రమంలో పాల్గొంటారని, తిరిగి 11:30 నిమిషాలకు గొట్లూరు గ్రామంలో వేరుశనగ విత్తనాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు, మధ్యాహ్నం 1:00 గంటనుండి ఎన్డీఏ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలిపారు. మంత్రి పర్యటనలో ప్రజలు ఎన్డీఏ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# పాఠశాలలకు పుస్తకాలు సరఫరా



పుస్తకానలు సరఫరా చేస్తున్న ఎంఈఓ చంద్రశేఖర్‌నాయుడు

**అగళి, జూన్ 9 ప్రభాతవార్త**

మండల పరిధిలోని 37 ప్రాథమిక పాఠశాలలకు పాఠ్యపుస్తకాలను ఎంఈఓ చంద్రశేఖర్‌నాయుడు, ఆయా పాఠశాలలకు వెళ్లి సరఫరా చేయించారు. పాఠశాల పునఃప్రారంభం ప్రతి యేదాది జూన్ 12న జరుగుతుందని, సదరు రోజు విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేసి బయోమెట్రిక్ తీసుకుని పుస్తకాలతోపాటు కిట్లను విద్యార్థులకు పంపిణీ చేయాలని ప్రధానోపాధ్యాయులకు ఎంఈఓ సూచించారు.

# తక్షణమే అన్నదాత సుఖీభవ రూ.20 వేలు అందివ్వాలి

## - 90 శాతం సబ్సిడీతో 5 ఎకరాలకు సరిపడా విత్తనాలు రైతులకు, కౌలురైతులకు అందించాలి

రాప్తాడు, జూన్ 9 ప్రభాతవార్త

రైతులు, కౌలురైతులు, కొరకు ఏపి రైతుసంఘం రాష్టసమితిపిలుపుమేరకు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో నిరసన కార్యక్రమం చేశారు. రైతుసంఘము ఆద్వర్యములో వినతిపత్రము అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాప్తాడు నియోజకవర్గ అధ్యక్షులు ఎం.చలపతి, నియోజకవర్గ నాయకులు జి.దుర్గాప్రసాద్ మాట్లాడుతూ.. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనందున రైతులకు కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకం క్రింద ప్రభుత్వము రైతులకు, కౌలు రైతులకు 90 సబ్సిడీతో కల్తీలేని విత్తనాలు ఇవ్వాలని, కౌలుకు సాగుచేసే రైతులందరికీ కౌలు గుర్తింపు కార్డులు ఇవ్వా లని, రైతులకు, కౌలు రైతులకు బ్యాంకులు పంట రుణాలు సాగుఖ ర్చులు అధికమవుతున్నందున స్కేలాఫ్ ఫైనాన్స్ ఎకరాకు రూ.50 వేలు ప్రకారం ఋణము ఇవ్వాలని, బంగారు రుణాలకు వడ్డీమాత్రమే కట్టించుకొని బ్యాం కర్లు రెన్యూవల్ చేయాలని, కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలను అన్నదాత సుఖీభవ పథకం రూ.20 వేల రూపాయలు తక్షణమే రైతుల ఖాతాలో జమ చేయాలని కోరారు. ఈకార్యక్రమం లో రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ఎం.చలపతి రైతు సం ఘం రైతు సంఘం నియోజకవర్గ నాయకులు జి.దుర్గాప్రసాద్ నారాయణ స్వామి, శ్రీనివాసులు, కాటమయ్య, ప్రసాద్, భాష, చౌడప్ప, సాయి, రసూల్, లక్ష్మిదేవి, నాగమ్మ, దేవక్క, మహిళలు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన డం జరిగింది



వినతిపత్రం అందజేస్తున్న రైతు సంఘం నాయకులు

# చిన్నారుల బంగారు భవిష్యత్తు మొదలయ్యేది అంగన్‌వాడి కేంద్రాల్లోనే

## - అంగన్‌వాడి పిలుస్తోంది ర్యాలీలో అంగన్‌వాడి కార్యకర్తల వెల్లడి

పామిడి, జూన్ 09 ప్రభాతవార్త

చిన్నారుల బంగారు భవిష్యత్తు మొదలయ్యేది అంగన్‌వాడి కేంద్రాల్లోనే అని అంగన్‌వాడి కార్యకర్తలు భారతి, యశోద, నారాయణమ్మ, త్రివేణిబాయి పేర్కొ న్నారు. అంగన్‌వాడి కేంద్రాల్లో చిన్నారుల సంఖ్యను పెంచేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జూన్ 12వ తేది వరకూ అంగన్‌వాడి పిలుస్తోంది కార్యక్రమానికి శ్రీకారం చుట్టడటంతో సోమవారం పట్టణంలోని 4వ అంగన్‌వాడి కేంద్రంలో అంగన్‌వాడి పిలుస్తోందని కార్యక్రమంలో బాగంగా చిన్నారులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అంగన్‌వాడి కేంద్రాలను బలోపేతం చేస్తూనే చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించేందకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికను రూపొందిస్తుందని తెలిపారు. చిన్నారులను ఆరోగ్యవంతంగా తీర్చదిద్దటంతో పాటు వారికి పాఠశాలలంటే భయాన్ని పోగొట్టేందుకు అంగన్‌వాడి కేంద్రాలు తోడ్పాటును అందిస్తాయని తెలియజేశారు. 3 ఏళ్ళ నుండి 6 ఏళ్ళలోపు చిన్నారులను సమీపంలోని అంగన్‌వాడి కేంద్రంలో చేర్పించాలని తద్వార పాఠశాలల మదిరిగానే విద్యా బోధన, పౌష్టికాహారాన్ని అందించటం జరుగుతుందన్నారు. చిన్నారుల ఉజ్వల భవిష్యత్తుకు అంగన్‌వాడి కేంద్రాలు ఎంతగానో దోహదపడుతాయని అందువల్ల తల్లి దండ్రులు వారి పిల్లలను అంగన్‌వాడి కేంద్రాల్లో చేరించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని పిలుపు నిచ్చారు. ఈకార్యక్రమంలో అంగన్ వాడి కేంద్రాల సిబ్బంది, చిన్నారులు వారి మాతృ మూర్తులు తదిత రులు పాల్గొన్నారు.



.చిన్నారులతో కలిసి ర్యాలీ చేస్తున్న అంగన్‌వాడి కార్యకర్తలు

# సంపూర్ణ ఆరోగ్యానికి యోగా దోహదపడుతుంది

## - తహశీల్దార్ శ్రీధరమూర్తి, ఎంపిడిఓ తేజోష్ణ - పామిడిలో యోగాంధ్ర ర్యాలీ

పామిడి, జూన్ 09 ప్రభాతవార్త

మానసిక వత్తిడిని తగ్గించి ఏకాగ్రతతను పెంపొందిస్తూ సంపూర్ణ ఆరోగ్యానికి యోగా ఎంతగానో దోహదపడుతుందని తహశీల్దార్ శ్రీధర మూర్తి, ఎంపిడిఓ తేజోష్ణ పేర్కొన్నారు. ఈనెల 21న జరుగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురష్కరించుకుని సోమవారం పట్టణంలోని శ్రీ సరస్వతి విద్యామందిరం నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు యోగాంధ్ర ర్యాలీని చేపట్టిన అదికారులు నాయకులు మానవహారాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ యోగా చేయటం ద్వార సంపూర్ణ ఆరోగ్యాన్ని పొంద వచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ వయసుతో సంబందం లేకుండా యోగా చేయవచ్చని తెలియ జేస్తూ యోగా చేయటం ద్వార కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ ఆయు ర్వేధ వైద్యురాలు డాక్టర్ కృష్ణవేణి, యోగా ట్రైనర్స్ సంధ్య, రేవతి, టిడిపి నాయకులు బొల్లు శ్రీనివా సరెడ్డి, గౌస్‌ఫీర, కరూరు శివశంకర్, నల్లబోతుల శ్రీనివాసులు, బొమ్మా మోహన్, హమాలీ గోపాల్, జనసేన పార్టీ అద్యక్షులు ధనుంజయ, బిజెపి అద్యక్షులు అంజి నాయక్, కుమారస్వామి, మేజర్ పంచాయతీ శానిటరీ మేస్త్రీ సురేష్, సచివాలయాల ఉద్యోగులు, శ్రీ సరస్వతి విద్యా మందిరం పాఠశాల ఉపాద్యాయ సిబ్బంది, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



.యోగాంధ్ర ర్యాలీలో అధికారులు నాయకులు



అంబేద్కర్ సర్కిల్‌లో మానవహారాన్ని చేపట్టిన దృశ్యం

# కార్మికుల సమస్యల పరిష్కారించాలని కమిషనర్‌కు సిఐటియు సమ్మె నోటీసు

అనంతపురం జూన్ 9 ప్రభాతవార్త

నగరపాలక సంస్థలో పనిచేస్తున్న ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం కమిషనర్ బాలస్వామి ఆ యూనియన్ గౌరవాధ్యక్షుడు గోపాల్ సమ్మె నోటీసును అందజేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూనియన్ రాష్ట్ర కమి టి పిలుపులో భాగంగా సమ్మె నోటీసు అందజేశామని, ప్రధానంగా జీతాలు పెంపు, షరతులు లేకుండా సంక్షేమ పథకాలు వర్తింపు, రిటైర్‌మెంట్ బెనిఫిట్ రూ.75వేలు, ఎక్స్‌గ్రేషియో రూ.7లక్షలకు పెంపు, దహన సంస్కారాలకు రూ.15వేల నుంచి రూ.20వేలు ఇవ్వాలని, వయోపరిమితి 62ఏళ్లు చేయాలని, ఆప్కాస్ ద్వారా రిటైర్‌మెంట్ చేసిన, ఆనారోగ్యం పాలైనా, చనిపోయినా వారి స్థానంలో వారి పిల్లలకు ఉద్యోగాలు కల్పించాలని , ఆప్కాస్‌ను రద్దు చేసి కార్మికులను రెగ్యులరైజ్ చేయాలన్న ప్రధాన డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కమిషనర్‌కు అందజేసినట్లు తెలిపాడు. ఈ కార్యాక్రమంలో యూనియన్ నగర కార్యదర్శి ముతూజా, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎటిఎం నాగరాజు, నాగభూషణ, ఇంజనీరింగ్ విభా గం జిల్లా అధ్యక్ష, కార్య దర్శులు మల్లికార్జున, సంజీవ రాయు, నగర అధ్యక్ష, కార్యద ర్శులు ఒబుళపతి, మురళి, కోశాధికారి పోతులయ్యతో పాటు ఐఎఫ్‌టియు నాయకులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.



కమిషనర్‌కు సమ్మె నోటీసు అందజేస్తున్న సిఐటియు నాయకులు

# ఇంజనీరింగ్ కార్మికులకు న్యాయం చేయండి - ఏఐటియుసి

అనంతపురం జూన్ 9 ప్రభాతవార్త

ఇంజనీరింగ్ కార్మికులకు, పారిశుద్ధ్య కార్మికులతో పాటు సమాన వేతనం ఇవ్వాలని ఏపి మున్సిపల్ వర్కర్ యూనియన్ ఏఐటియుసి అనుబంధ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ గౌడ్ సోమవారం డిప్యూటి కమిషనర్ డాక్టర్ పావనికి వినతి చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఔట్‌సోర్సింగ్ ఇంజనీరింగ్ కార్మికుల దుస్థితి రోజు రోజుకు గడ్డుపరిస్థితి నెలకొంటోందని, చాలిచాలని వేతనాలు అందజేయడం వల్ల వారి కుటు ంబాలు ఆర్థిక ఇబ్బందులతో సతమతమౌతున్నాయని, ప్రస్తుత ధరల పెరుగుదల, సాధారణ ఖర్చులు వారి కుటుంబాలకు భారమౌతున్నాయని ఆవేదన వ్యక్తం చేశాడు. పారిశుద్ధ్య కార్మికులకు రూ.21వేల వేతనం ఇస్తుంటే ఇంజనీరింగ్ కార్మికులకు రూ.15వేలు మాత్రమే ఇస్తోందన్నారు. 60ఏళ్ల పూర్తి అయిన వారిని అర్థాంతరంగా తొలగిస్తున్నారని, 62 ఏళ్లకు సర్వీసు పెంచాల న్నాడు. పలుమార్లు కార్మికుల సమస్య లపై ప్రజాప్రతినిధులకు, అధికా రుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన కరువైందని ఆవేదన వ్యక్తం చేశాడు. ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి న్యాయం చేయాలని లేకుంటా దశలవారీ గా ఆందోళనలు ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరిం చాడు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు, మున్సిపల్ యూనియన్ జిల్లా కోశాధికారి వేణుగోపాల్, ఉపాధ్యక్షుడు నాగరాజు, నాయకులు ప్రసాద్,రఫీ, సాయి, ఆసీన్, నాగరాజు తదిత రులు పల్గొన్నారు.



డిప్యూటి కమిషనర్‌కు వినతి పత్రం అందజేస్తున్న ఎఐటియుసి నాయకులు

# ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి

బుక్కరాయసముద్రం జూన్ 9 ప్రభాతవార్త

రైతులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆధ్రప్రదేశ్ రైతుసంఘం ఆధ్వర్యంలో సోమవారం బుక్కరాయసముద్రం తహాశీల్దార్ పుణ్యవతి కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్బంగా రైతు సంఘం నాయకులు మాట్లడుతూ కూటమి ప్రభుత్వం ప్రధానంగా అన్నదాత సుఖీభవ కింద 20,000వేలరూపాయలను రైతుఖాతాల్లోకి జమయేయాలని ఈ ఖరీఫ్‌లో అన్నిరకాల విత్తనాలు,వేరుశనగ,కందులు, అలసంద, ఆమిదాలు, కొర్రలు ,జొన్నలు. పెసులు,90% రైతులకు అందజేయాలని ఎరువులు, పురుగుమందులు,రైతు సేవ కేంద్రంలో వెంటనే అందుబాటులో ఉంచాలని 2024-25 సంవత్సరంలో అకాల వరా ఝులకు పంట దెబ్బతిన్న రైతులకు పంటనష్ట పరిహారం చెల్లించాలని ప్రభుత్వన్ని డిమాండ్‌చేశారు. బ్యాంకుల్లో రైతులకు అందజేస్తున్న క్రాఫ్ లోన్స్ ఎకరాకు 50,000 రూపాయలు ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నారాయణ స్వామి, కౌలు రైతుసంఘం జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ రాము ,రైతు సంఘం నాయకులు బండి రా మక్రిష్ణ ,రైతుసంఘం మండల కార్యాదర్శి వెంకటరాముడు, డిహెచ్‌పిఎస్ నాయకులు బండారు రామాంజి నేయులు, శ్రీనివాసులు, భాష, తిరుపతయ్య, శ్రీరాములు, మునీర్,ప్రవీ ణ్‌కు మార్, బాబా ఫక్రుద్దీన్ తదితిరులు పాల్గొన్నారు.



తహాశీల్దార్‌కు వినతిపత్రం అందజేసుస్తన్న రైతుసంఘం నాయకులు

# ప్రపంచ రక్తదాతల దినోత్సవ వేడుకలు

అనంతపురం కల్చరల్, జూన్ 9 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లా లో నిస్వార్థంగా సేవ చేస్తున్న రక్తదాతలు, స్వచ్ఛంద సేవా సంస్థలను ప్రోత్సహిస్తూ, అభినందిస్తూ తమ వంతు ప్రయత్నంగా అనంతపురం పట్టణంలోని మూడు స్వచ్ఛంద సేవా సంస్థలు ఫ్రెండ్స్ హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ సొసైటీ, ఆదరణ సేవా సమాజ్ ట్రస్ట్, సహృదయ సేవా సమితి వారి ఆధ్వర్యంలో దాదాపు 75 మంది రక్తదా తలను గౌరవిస్తూ వారికి ప్రాణదాత సేవా పురస్కారం 2025 ను విశిష్ట అతిథులు మానవతా కన్వీనర్ తరిమెల అమర్నాథ్ రెడ్డి గారు, మానవత కోకన్వీనర్ సలీం మాలిక్, మమతా కన్వీనర్ నవీన్, రెడ్ డ్రాప్ వ్యవస్థాపకులు టంగుటూరి రెహమాన్, కార్యక్రమం నిర్వాహకులు తాడిమర్రి లాల్ బాషా, చంద్రశేఖర్, బాలకృష్ణ, నిరంజన్ గార్ల చేతులమీదుగా అందించడం జరిగినది.



రక్తదాతలు, స్వచ్ఛంద సేవా సంస్థలను ప్రోత్సహిస్తూ, అభినందిస్తున్న దృశ్యం

# అన్నదాత సుఖీభవ తక్షణమే అమలు చేయాలి

## - జిల్లా రైతు సంఘం అధ్యక్షులు దఫేదార్ చిన్నప్ప యాదవ్

శింగనమల, జూన్ 9 ప్రభాతవార్త

రైతులు, కౌలు రైతులు చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు ఏపి రైతు సంఘం రాష్ట్ర సమితి పిలుపు మేరకు మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా తహశీల్దారు బ్రహ్మయ్యకు రైతు సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. అనంతరం జిల్లా రైతు సంఘం అధ్యక్షులు డి.చిన్నప్ప యాదవ్ మాట్లాడుతూ.. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనందున రైతులందరికీ అన్నదాత సుఖీభవ పథకంను అందజేయాలని, అలాగే 90శాతం సబ్సిడితో కల్తీ లేని విత్తనాలు ఇవ్వాలన్నారు. పంట సాగు చేసే రైతులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ముఖ్యంగా కౌలుకు చేసే రైతులకు గుర్తింపు కార్డులు ఇస్తూ పంట రుణాలు ఇవ్వాలన్నారు. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం ఎకరాకు రూ.50వేలు ఇవ్వాలని, బంగారు పంట రుణాలకు వడ్డీ మాత్రమే కట్టించుకుని బ్యాంకర్లు రెన్యూవల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు మధుయాదవ్, రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శిలు భయన్న,చంద్రశేఖర్, చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు చేనేత మధు, చికెన్ బాషా, వెంకటరెడ్డి, నారప్ప, మునిస్వామి, రామసుబ్బారెడ్డి, రూప్లానాయక్, జయరామ్‌నాయక్, బాలరెడ్డి, నాగభయన్న, రామాంజి, తాతయ్య, కోనప్ప తదితరులు పాల్గొన్నారు.



తహశీల్దారు బ్రహ్మయ్యకు వినతిపత్రం అందజేస్తున్న సిపిఐ నాయకులు

# నీచ రాజకీయాలకు తెరలేపిన వైసీపీ

## - సాక్షి చానల్ జర్నలిస్టుల వాఖ్యలు ప్రజాస్వామ్య వ్యవస్థకు మాయని మచ్చలాంటివి - మహిళలను కించపరిచే విధంగా మాట్లాడిన వారిపై చర్యలు తీసుకోవాలని సిఐ యుగంధర్‌కు ఫిర్యాదు

## - విలేఖరుల సమావేశంలో జనసేనపార్టీ నాయకుల డిమాండ్

పామిడి, జూన్ 09 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాజదాని అమరావతి మహిళలపై సాక్షి చానల్ ద్వార అసభ్యకరమైన వాఖ్యలు చేయించిన వైసీపీ రాష్ట్రంలో నీచ రాజకీయాలకు తెరలేపిందని జనసేనపార్టీ నాయకులు ధ్వజమెత్తారు. అమరావతి మహళలను కించపరిచే విధంగా వేశ్యల రాజదాని అంటూ తన సొంత చానల్ సాక్షి చర్చావేధికలో జర్నలిస్టులతో జగన్మోహన్‌రెడ్డి మాట్లాడించటం ప్రజాస్వామ్య వ్యవస్థకు మాయని మచ్చలాంటిదని వెంటనే అసభ్యకర వాఖ్యలు చేసిన వారిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలంటూ సోమవారం సాయంత్రం సిఐ యుగంధర్‌కు ఫిర్యాధు చేసిన అనంతరం జనసేనపార్టీ నాయకులు విలేఖ రుల సమావేశాన్ని నిర్వహించారు. రాష్ట్ర రాజదాని అమరా వతి నిర్మాణం కళగానే మిగిలిపోతుందని అనుకుంటున్న తరుణంలో అధికారాన్ని చేపట్టిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కోట్లాది ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అమరా వతి నిర్మాణానికి అలుపెరుగని కృషి చేస్తోందన్నారు. సాక్షి చానల్ జర్నలి స్టులు రాజదాని మహిళలపై అనుచిత వాఖ్యలు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని అబాసు పాలు చేశారని ఆరోపించారు. అమరా వతి మహిళలపై సాక్షి చానల్‌లో అనుచిత వాఖ్యలు చేయటం దారుణం అంటూ ఇప్పటివరకూ వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి, సాక్షి చానల్ చైర్ పర్సన్ భారతీరెడ్డి క్షమాపణలు చెప్పకపోవటం ఎంతవరకూ సమంజసమని ప్రశ్నించారు. మహిళల పట్ల అసభ్యకరంగా మాట్లాడిన వారిపై చర్యలు తీసుకుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. విలేఖరుల సమావేశంలో సమావేశంలో జనసేనపార్టీ నాయకులు కత్రిమల సుబ్బు, అడ్వకేట్ సతీష్, శరత్, జగదీష్, షేక్షావలి, లాలుస్వామి, వడ్డే రాము, రోషన్ జమీర్, సలీం, సూర్య తదితరులు పాల్గొన్నారు.



సిఐ యుగంధర్‌ను కలిసి ఫిర్యాదు చేస్తున్న జనసేనపార్టీ నాయకులు



సమావేశంలో మాట్లాడుతున్న జనసేనపార్టీ నాయకులు.

# ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఒకరోజు నిరాహార దీక్షా శిబిరం

అనంతపురం న్యూటౌన్, జూన్ 9 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాలో ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన ఒకరోజు నిరాహార దీక్షా శిబిరంలో ఉపాధ్యాయ ఐక్యవేదిక నాయకులు కే.గోవిందరెడ్డి, నాగిరెడ్డి, గోపాల్ రెడ్డి, సిరాజుద్దీన్, రాయల వెంకటేష్, కులశేఖర్ రెడ్డి, శ్రీనివాస నాయక్, శంకరమూర్తి, లింగమయ్య, గోవిందరాజులు సుబ్బరాయుడు, నాగేంద్ర రవికుమార్, ఎన్.రమణారెడ్డి, రామాంజనేయులు, శ్రీనివాస్ రెడ్డి, వెంకటసుబ్బయ్య, మహమ్మద్ రఫీ, రమణ, సర్దార్ వలి ఈశ్వరయ్య, తిప్పే స్వామి, హర్షవర్ధన్, రాజేంద్రప్రసాద్, సుదర్శన్ రెడ్డి, ఆదిశేషు, రామకృష్ణారెడ్డి, తిమ్మారెడ్డి, కేశవరెడ్డి, సాయినాథ్ రెడ్డి, రాధాకృష్ణారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మినారాయణ, కేశవమూర్తి, నరసింహా రెడ్డి, గోపాల్ నాయక్, ఎర్రి స్వామి, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ.. గత నెలలో ప్రభుత్వం ఉపాధ్యాయులకు మాన్యువల్ కౌన్సిలింగ్ ద్వారా బదిలీలు జరుగుతామని మాట ఇవ్వడం జరిగింది. కానీ ఇప్పుడు మాట తప్పి మ్యానువల్ కౌన్సిలింగ్ ద్వారా కాకుండా వెబ్ కౌన్సిలింగ్ ద్వారా ఉపాధ్యాయ బదిలీలు చేపట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు ఇదే మొండి వైఖరితో అధికారులు ముందుకు వెళితే విద్యాశాఖ మంత్రి గారు జోక్యం చేసుకొని సమస్యను పరిష్కరించాలని కోరారు. సమస్యను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి ఉపాధ్యాయుల సత్తా ఏంటో ప్రభుత్వానికి తెలియజేస్తామని తెలియజేశారు. వెబ్ కౌన్సిలింగ్ వద్దు మ్యానువల్ కౌన్సిలింగ్ ముద్దు అంటూ ఉపాధ్యాయు లోకం ముక్తకంఠంతో నినదించింది. దీక్షా శిబిరానికి సంఘీభావంగా ఎంటిఎస్ ఉపా ధ్యాయులతో పాటు అనేకమంది నాయకులు తమ మద్దతుని ప్రకటించారు.



మాట్లాడుతున్న నాయకులు గోవిందరెడ్డి

# నందమూరి బాలకృష్ణ సినీ సంగీత విభావరి

అనంతపురం న్యూటౌన్, జూన్ 9 ప్రభాతవార్త

.పద్మశ్రీ ఘంటసాల సంగీత కళాభారతి అనంతపురం వారి ఆధ్వర్యంలో పద్మభూషణ నందమూరి బాలకృష్ణ సినీ సంగీత విభావరిని ఏర్పాటు చేసినట్లు సంస్థ అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు సగుమంచి సురేష్‌బాబు వీఎంపి నాయుడులు తెలిపారు. నందమూరి బాకృష్ణ నటనలో 50 సంవత్సరాలు పూర్తి చేసి, తెలంగాణ ప్రభుత్వంచే ఎన్‌టిఆర్ జాతీయ అవార్డును అందుకున్న బాలయ్యకు జన్మదినం సందర్భంగా బాలయ్య సినీ స్వరాల సం గీత విభావరిని ఏర్పాటు చేశామన్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాలలో సేవలు అందిస్తున్న వారికి నందమూరి ప్రతిభ పురస్కారాలను అందిస్తున్నామని తెలిపారు. బాంబేడయింగ్ నాగన్న, మాసినేని రామయ్య, రవికాంత్ రమణ, క్లబ్ కేశవరెడ్డి, ఆచార్య సుధాకర్, మాజీ మేయర్ మదమంచి స్వరూప, ఆర్ఎంఒ హేమలత, పద్మజ, పాలసముద్రం నాగరాజులు హాజరవుతారన్నారు. ఈ నెల 10న క్లబ్‌లో సాయంత్రం 5:30 గంటలకు సంగీత విభావరి ప్రారంభమవుతుందని తెలిపారు.

# .ప్రీ మెట్రిక్ బాలికలకు వసతి గృహంలో చేరుటకు దరఖాస్తుల ఆహ్వానం

అనంతపురం న్యూటౌన్, జూన్ 9 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లాలో ప్రీ మెట్రిక్ మైనార్టీ బాలికలకు వసతి గృహంలో చేరుటకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మైనార్టీ సంక్షేమశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జి.రామసుబ్బారెడ్డి సోమవారకం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ముస్లింలు, క్రైస్తవులు, సిక్కులు, పారశీకులు, బౌద్దమతస్తులు తది తరులు అర్హులని, వీరికి 100 మందికి ప్రవేశానికి సౌకర్యం కలదని, ఉచిత వసతితోపాటు ట్రంక్ పెట్టెలు, గ్లాసు, బెడ్‌షీట్స్, జంఖానాలు, స్కూల్ యూనిఫారములు, నోట్‌బుక్స్, కాస్మోటిక్ చార్జీలు తదితరాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఇతర వివరాలకు 9703942423లో సంప్రదించాలని కోరారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం..

బుక్కరాయసముద్రం, జూన్ 9 ప్రభాతవార్త

యోగా చేయడంవలన ప్రతి ఒక్కరు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చునని ఎంపీపీ దాసరి సునీత, తహశీల్దార్ పుణ్యవతి, ఎంపీడిఓ సాల్మన్‌రాజ్ అన్నారు.సోమవారం బుక్కరాయ సముద్రం మండల కేంద్రంలో యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా యోగ మీద అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీ స్థానిక వెలుగు కార్యాలయం నుండి ఎస్‌బిఐ బ్యాం కు వరకు ర్యాలీ నిర్వహిం చారు.అనంతరం యోగా ప్రాముఖ్యతగురించి ప్రజలకు తెలియజేస్తు మానవ హారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు ఈఓఆర్డి సదాశివా, ఎపిఓ సుజాత, పంచాయితీ కార్యదర్శి టి.పెద్దశ్రీనివాసులు,వెలుగు ఎపిఎం నారాయణస్వామి,టిడిపి నాయకులు బుల్లే నారాయణస్వామి, రవీంద్ర, కదిరెప్ప,సచివాలయం సిబ్బంది,వెలుగు సిసిలు,ఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది తదితిరులు పాల్గొన్నారు.



యోగా పై అవగాహన ర్యాలీ లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు అదికారులు

# రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్రగాయాలు

బుక్కరాయసముద్రం, జూన్ 9 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల పరిదిలోని గోవిందంపల్లి గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ దివాకర్‌రెడ్డి అనేయువకుడు సోమవారం అనంతపురం నుండి ట్రాక్టల్లో గోవిందంపల్లికి వస్తుండగా పాముదాయి గ్రామ సమీపాన రోడ్డు దాటుటకు నిలబెట్టుకు ట్రాక్టర్‌ను వెనుక నుండి ఐచర్ వాహనం డీకొట్టగా ఈ ప్రమాదంలో డ్రైవర్ దివాకర్‌రెడ్డికి చెయ్యి విరిగి తీవ్రగాయా లైనవి స్థానికులు దివాకర్‌ను వైద్యనిమిత్తం కొరకు ఆసుపత్రికి తరలించారు.



ప్రమాదంలో దెబ్బతిన్న ట్రాక్టర్

# రైతులకు 90 శాతం సబ్సిడీతో నాణ్యత కలిగిన అన్ని రకాల పంటల విత్తనాలు అందించాలి

## ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిరుతల మల్లికార్జున.

అనంతపురం రూరల్ జూన్ 09 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఈరోజు అనంతపురం రూరల్ తహసిల్దార్ కార్యాలయం వద్ద రైతులకు తక్షణమే అన్నదాత సుఖీభవ పథకం కింద పెట్టుబడి సాయం రూ. 20,వేలు అందించాలి అలాగే 90 సబ్సిడీతో నాణ్యత కలిగిన అన్ని రకాల పంటల విత్తనాలు అందించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రూరల్ మం డల కార్యదర్శి మన్నీల వెంకట రాముడు అధ్యక్షతన ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిరుతల మల్లికార్జున హాజరై మాట్లాడుతూ అనంతపురం జిల్లాలోని రైతులకు మరియు భూమిలేని కౌలు రైతులకు తక్షణమే అన్నదాత సుఖీభవ కింద పెట్టుబడి సాయం 20 వేల రూపాయలు అందించాలి అలాగే 90 సబ్సిడీతో నాణ్యత కలిగిన అన్ని రకాల పంటల విత్తనాలు అందించాలనీ మరియు ప్రతి ఏడాది పెరుగుతున్న సాగు ఖర్చులను దృష్టిలో పెట్టుకొని స్కెల్ ఆఫ్ ఫైనాన్స్ పెంచి 5 లక్షల వరకు పంట రుణాలు అందించాలి, గ్రామ సభలు నిర్వహించి భూయజమాని ప్రమేయం లేకుండానే కౌలు రైతులకు గుర్తింపు కార్డులు జారీ చేయాలి, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎటువంటి హామీ లేకుండా కౌలు రైతులకు రెండు లక్షల వరకు పంట రుణాలు ఇవ్వాలి, కౌలు రైతుల రక్షణ సంక్షేమం కోసం సమగ్రమైన నూతన కౌలు చట్టాన్ని తీసుకుని రావాలి, దశాబ్దాలుగా వినియోగంలో ఉన్నప్రాజె క్టులు,రిజర్వాయర్లు, ప్రధాన కాలువలు, పంట కాలువల మరమ్మతులకు ప్రభుత్వం తక్షణమే నిధులు కేటాయించి పనులు చేపట్టాలి, వరి తదితర పంటలకు పక్క రాష్ట్రాల వలె మన రాష్ట్ర ప్రభుత్వం కూడా క్వింటాకు 500 రూపాయలు బోనస్ చెల్లించాలి, పామాయిల్ దిగుమతి సుంకాన్ని తగ్గించడానికి కేంద్ర ప్రభుత్వం పునః సమీక్షించాలి,ఫ్రూట్ జ్యూస్ పై కేంద్ర ప్రభుత్వం విధించిన 40 శాతం జీఎస్టీని రద్దు చేయాలన్నారు.ఈ కార్యక్రమం లో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి వన్నారెడ్డి, జిల్లా నాయకులు శ్రీకాంత్, రమేష్, గోవింద నాయక్, రాప్తాడు నియోజకవర్గ నాయకులు రాకెట్ల రాము, నగేష్ అనంతపూర్ రూరల్ మండలం నాయకులు అక్కులప్ప, నరసింహులు, కుల్లాయప్ప మహేష్, ఇమామ్, సల్మాన్, రామాంజినేయులు, ముత్యాలు, విజయ్ కుమార్, ఓబులేసు, మన్నీల సూరి, రైతులు పాల్గొన్నారు.



తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం.

# స్వర్ణాంధ్ర-2047

## - నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ ప్రారంభం

## - ఆర్డిఓ కేశవనాయుడు

శింగనమల, జూన్ 9 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సోమవారం ప్రారంభించిన స్వర్ణాంధ్ర-2047 కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో శింగనమల నియోజకవర్గ చైర్మన్, ఆర్డిఓ కేశవనాయుడు కన్వీ నర్ ఎంపిడిఓ భాస్కర్ అధ్యక్షతన నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్డిఓ కేశవనాయుడు మాట్లాడుతూ.. (దారిద్ర రేఖకు దిగువ ఉన్నవారు) బంగారు కుటుంబంలో ఏ ప్రాంత వ్యక్తినైనా చేర్పించాలని, గ్రామంలో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న 20 శాతం మందిని గుర్తించి వారికి అన్ని రకాలుగా చేయూతనందించేందుకు ముందుకు రావాలన్నారు. స్వర్ణాంధ్ర-2027 ముఖ్యమంత్రి చేతులు మీదుగా మధ్యాహ్నం 2:30 గంటలకు ప్రారంభించినట్లు, శింగనమల అసెంబ్లీ చైర్మన్‌గా ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, కో కన్వీనర్‌గా ఆర్డిఓ కేశవనాయుడు, ఉంటారని ఎంపిడిఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల నుంచి శింగనమల తహశీల్దారు బ్రహ్మయ్య, యల్లనూరు ఎంపిడిఓ వాసుదేవరెడ్డి, గార్లదిన్నె ఎంపిడిఓ యోగానందరెడ్డి, పుట్లూరు ఎంపిడిఓ అలివేలమ్మ, బుక్కరాయ సముద్రం తహశీల్దారు పుణ్యవతి, బుక్కరాయసముద్రం ఎంపిడిఓ సల్మాన్, మండల పరిధిలోని సచివాలయ ఉద్యోగులు హాజరయ్యారు.



వర్చువల్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అధికారులు

# ఉపాధి కూలీ కదిరయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

## - సిపిఐ జిల్లా కార్యదర్శి వేమ యాదవ్

కదిరి, జూన్ 9 ప్రభాతవార్త

ఉపాధి కూలీ కదిరయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయాదవ్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడు తూ.. కదిరి నియోజకవర్గంలోని తలుపుల మండలం బత్రేపల్లికి చెందిన ఉపాధికూలీ కదిరయ్య ఉదయాన్నే ఉపాధిహామీ పథకం కింద పని చేస్తూ చెరువులో మృతి చెందాడన్నారు.

**CHANGE OF NAME**

MEENAKSHI KAKARLA (old name) W/o SUBBA RAYUDU KAKARLA residing at 1-27 OC COLONY NIDIGALLU, TADIMARRI, Sri Sathya Sai, 515661, A.P. Changing my name MEENAKSHI KAKARLA (old name) to MEENAKSHI KUCHI (new name). Hence forth, I am being MEENAKSHI KUCHI for all transactions

